10న వట్టి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

మాజీ మంత్రి, ఉంగుటూరు మాజీ ఎంఎల్ఎ కీర్తిశేషులు వట్టి వసంతకుమార్ జయంతి ఈ నెల 10న ఆయన అభిమానులు, నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉంగుటూరులో నాలుగు మండలాల నుంచి పెద్దఎత్తున వసంత్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరవ్వనున్నారు. నాలుగు మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు పలు వితరణలు చేయనున్నారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురు కార్యకర్తలకు నిర్వాహక కమిటీ సభ్యుల సహకారంతో సాయం అందించనున్నామని ఉంగుటూరు మాజీ జెడ్పిటిసి సభ్యుడు కాటి శిరీష్‌కుమార్ వెల్లడించారు. నియోజకవర్గంలో వసంతకుమార్ అభిమానులు పాల్గొనాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

జెడ్పి ఛైర్‌పర్సన్‌గా పద్మశ్రీ

- 22 ఏళ్ల తర్వాత జిల్లా ప్రథమ పౌరురాలిగా మహిళ
- 47 మందికిగాను 35 మంది జెడ్పిటిసిలు సమావేశానికి హాజరు
- పద్మశ్రీతో ప్రమాణస్వీకారం చేయించిన కలెక్టర్
- మంత్రులు, ఎంఎల్ఎలు, స్థానిక ప్రజాప్రతినిధులంతా హాజరు
- పోలీసుల తీరుతో మీడియా ప్రతినిధులకు తీవ్ర ఇబ్బందులు
- జెడ్పి సిఇఒ మార్పుపై అందరిలోనూ చర్చ?

ప్రమాణస్వీకారం చేస్తున్న గంటా పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లా పరిషత్ నూతన ఛైర్‌పర్సన్‌గా గంటా పద్మశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 23 ఏళ్ల తర్వాత రెండో మహిళ ఛైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో గురువారం ఉదయం 11 గంటలకు జెడ్పి సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జెడ్పి ఛైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 47 మంది సభ్యులుండగా ప్రత్యేక సమావేశానికి 35 మంది సభ్యులే హాజరయ్యారు. కోరం ఉండటంతో ఎన్నిక నిర్వహణ సాగింది. జెడ్పి ఛైర్‌పర్సన్‌గా పద్మశ్రీ పేరును ద్వారకాతిరుమల జెడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్ ప్రతిపాదించగా దెందులూరు జెడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం బలపరిచారు. ముందుగానే వైసిపి అధిష్టానం పద్మశ్రీని జెడ్పి ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎంపిక చేస్తూ బి.ఫారం ఇవ్వడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. జెడ్పి ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన పద్మశ్రీతో కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ప్రత్యేక సమావేశ హాలులోకి జెడ్పిటిసి సభ్యులను మాత్రమే అనుమతించారు. ఎన్నిక ప్రక్రియ మొత్తం అరగంట వ్యవధిలోనే ముగిసింది. ఎన్నిక అనంతరం ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఛైర్‌పర్సన్ ఎన్నిక కార్యక్రమానికి మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, తానేటి వనిత, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్‌రాజు, ఎంపీలు కోటగిరి శ్రీధర్, ఎంఎల్‌సిలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్ర, ఎంఎల్ఎలు ఆళ్ల నాని, కొఠారు అబ్బాయిచౌదరి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పుప్పాల వాసుబాబు, తలారి వెంకట్రావు, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, జడ్పిటిసి సభ్యులు, ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ఛైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసి ఛైర్మన్ ఎంపిక, ప్రభుత్వ పథకాలపైనా నాయకులు ప్రసంగించారు. 1995 నుంచి 2000వ సంవత్సరం వరకూ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ఇమ్మణ్ణి రాజేశ్వరి పనిచేశారు. ఆ తర్వాత ఇంత కాలానికి ఛైర్‌పర్సన్‌గా పద్మశ్రీ ఎన్నికయ్యారు.

అభివాదం చేస్తున్న జెడ్పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

బైక్ ర్యాలీగా జిల్లా పరిషత్‌కు పద్మశ్రీ

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ముందుగానే పద్మశ్రీ పేరు ఖరారు కావడంతో గురువారం జరగనున్న ఎన్నికకు పెదపాడు నుంచి బైక్ ర్యాలీతో ఆమె బయలుదేరారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున వైసిపి కార్యకర్తలు, వారి శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. వంగాయగూడెం సెంటర్‌లో పద్మశ్రీని సత్కరించి అంతా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రానికి తరలిరావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



పద్మశ్రీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న హోంమంత్రి వనిత

అభినందనలు తెలుపుతున్న ఎంఎల్ఎలు, కలెక్టర్

గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధాలు

జెడ్పి ఛైర్మన్ ఎన్నిక సమయంలో గతంలో ఎన్నడూ లేని ఆంక్షలను ఈసారి అధికారులు అమలు చేశారు. జిల్లా పరిషత్ సిఇఒ ఆదేశాలంటూ పోలీసులు ఓవరాక్షన్ చేశారు. 10.30 గంటల తర్వాత మీడియాను సైతం సమావేశ మందిరంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. సమాచార శాఖాధికారి వచ్చి చెప్పినా పోలీసులు వినని పరిస్థితి నెలకొంది. జెడ్‌సి సిఇఒ అదేశాలంటూ ఖరాఖండిగా చెప్పారు. దీంతో చాలామంది మీడియా సిబ్బంది హాలు బయటే ఉండిపోవాల్సిన వచ్చింది. జెడ్పిలో గత కొంతకాలంగా జరుగుతున్న ఏకపక్ష పాలనకు నిదర్శనం గురువారం జరిగిన ఘటనలంటూ సర్వత్రా చర్చ సాగింది.

సిఇఒ మార్పుపై తీవ్ర చర్చ..?

జిల్లా పరిషత్ నూతన ఛైర్‌పర్సన్‌గా గంటా పద్మశ్రీ ఎన్నిక కావడంతో జెడ్పిటిసిల్లోనూ, అక్కడకు వచ్చిన రాజకీయ నాయకుల్లో సిఇఒ మార్పుపై తీవ్ర చర్చ సాగింది. కవురు శ్రీనివాస్ జెడ్పి ఛైర్మన్‌గా ఎన్నికయ్యే నాటికి జెడ్పి సిఇఒగా హరిహరనాథ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హరిహరనాథ్‌కు మంచి అధికారిగా పేరుకూడా ఉంది. కవురు శ్రీనివాస్ ఛైర్మన్ అయిన కొద్దికాలానికే ఆయనను జెడ్పి సిఇఒ బాధ్యతల నుంచి బదిలీ చేశారు. ఆయన స్థానంలో జెడ్పి డిప్యూటీ సిఇఒగా ఉన్న రవికుమార్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. దీనిపై అప్పట్లో తీవ్ర చర్చ సాగింది. వీరవాసరం ఎంపిపిగా కవురు శ్రీనివాస్ ఉన్నప్పుడు ఎంపిడిఒగా పని చేసిన రవికుమార్‌ను సిఇఒగా నియమించడం చర్చనీయాంశమైంది. వారిద్దరి మధ్య సాన్నిహిత్యంతోనే సిఇఒగా రవికుమార్‌ను నియమించినట్లు చర్చ సాగింది. నాటి నుంచి జిల్లా పరిషత్ పాలనపై తీవ్ర విమర్శలు విన్పిస్తూనే ఉన్నాయి. ఛైర్మన్ నామమాత్రంగా మారారని, అన్నీ సిఇఒ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజాప్రతినిధులుగా తమకు ఏమాత్రం గౌరవం ఇవ్వడం లేదంటూ జిల్లా పరిషత్ సమావేశాల్లో జెడ్పిటిసిలే వాగ్వివాదానికి దిగిన ఘటనలు నెలకొన్నాయి. నిధుల మంజూరు విషయంలో ఛైర్మన్ అనుమతించినా సిఇఒ అడ్డుకుంటున్నారంటూ జెడ్పిటిసిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు సైతం ఉన్నాయి. జిల్లా పరిషత్ అధికారుల్లో సైతం సిఇఒ తీరుపై తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు చర్చ సాగుతోంది. ఇటీవల జరిగిన బదిలీల వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. సిఇఒ ఏకపక్ష తీరుతో వ్యవహరిస్తారనే విమర్శలు ఉన్నాయి. జెడ్పి సమావేశాలు జరిపే తీరులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కొత్త ఛైర్మన్ రాకతో సిఇఒ బదిలీ ఖాయమనే ప్రచారం సాగుతోంది. సిఇఒను బదిలీ చేస్తేనే జిల్లా పరిషత్ ప్రక్షాళన అయ్యే అవకాశం ఉందని గురువారం సమావేశ ప్రాంగణంలో తీవ్ర చర్చ సాగింది.



పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రముఖులు

నిర్మానుష్యంగా ఉన్న జెపి సెంటర్

తారెత్తించిన ఎండ

ఉక్కపోతతో జనం విలవిల

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణంలో ఎండ తీవ్రత తారెత్తించింది. గురువారం పట్టణంలో డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం నామమాత్రంగా ఎండ తీవ్రత ఉన్నప్పటికీ మధ్యాహ్నం 12 గంటల నుండి తీవ్రమైన ఎండ తోడుగా వేడిగాలులు వీయడంతో జనం తల్లడిల్లారు. దీంతో బయట ఎండ, లోపల ఉక్కపోతతో జనం విలవిల్లాడారు. ఎసి, కూలర్‌లు వినియోగించే వారు కొంత వరకు ఉపశమనం పొందారు. మధ్యమధ్యలో విద్యుత్ అంతరాయం వల్ల అధికశాతం ప్రజలు తారెత్తించిన ఎండతో బెంబేలెత్తారు. ఎండతీవ్రత అధికంగా ఉండటం వల్ల పట్టణంలో ఎప్పుడూ రద్దీగా ఉండే జెపి సెంటర్, బుట్టాయగూడెం రోడ్, బస్టాండ్ సెంటర్, అశ్వారావుపేట రోడ్లన్నీ మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా మారాయి. ఏదేమైనా వేసవి తీవ్రత తగ్గేవరకు వృద్ధులు, చిన్నపిల్లలు ఎండలో తిరగవద్దని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

తక్కువ మద్దతు ధరతో కేంద్రం దగా

ఎపి రైతుసంఘం విమర్శ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రైతులు కష్టపడి పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చుల కంటే తక్కువ మద్దతు ధర ప్రకటించి రైతులకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఎపి రైతుసంఘం నేతలు విమర్శించారు. స్థానిక అన్నే భవనంలో కేంద్రం పంటలకు ప్రకటించిన మద్దతు ధరలపై సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు గురువారం మాట్లాడారు. వరికి క్వింటాల్‌కు రూ.2707 ప్రకటించాలని, అయితే ప్రభుత్వం మద్దతు ధర రూ.2,183 ప్రకటించిందని, దీనివల్ల రైతులకు క్వింటాకు రూ.524 నష్టమని చెప్పారు. వేరుశెనగకు రూ.7,411 ప్రకటించాల్సి ఉండగా రూ.6,377 ప్రకటించిందని, దీనివల్ల క్వింటాకు రూ.1,100 నష్టపోతున్నారన్నారు. మొక్కజొన్నకు రూ.2,569 ప్రకటించాల్సి ఉండగా ప్రభుత్వం రూ.2,090 ప్రకటించిందని, దీనివల్ల రైతులకు క్వింటాల్‌కు రూ.479 నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పత్తికి రూ.8,095 ప్రకటించాల్సి ఉండగా రూ.6,620 ప్రకటించిందని, దీనివల్ల రూ.1,475 నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2022-23 ధర నిర్ణయంలో నీటిపారుదల ఖర్చులు, ఎరువుల ధరలు తదితరాల పెరుగుదలను పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలు పెంచి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని కోరారు.

15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్రంలో ప్రస్తుత రబీ సీజన్‌లో 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథిగృహంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికిగాను రూ.28,402 కోట్లు విలువైన 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రూ.28,200 కోట్లు రైతులకు చెల్లించామని, మిగిలిన రూ.202 కోట్లు నిర్దేశించిన సమయంలోగానే అందిస్తామని తెలిపారు. జయ బొండాలు రకం ధాన్యాన్ని కేరళవాసుల కోరికపై మన రైతులు పండించారని, వాటిని కేరళ రాష్ట్రానికి చెందిన వారు నేరుగా రైతులకు సొమ్ము చెల్లించి కొనుగోలు చేయడంతో లక్ష్య సాధన తగ్గిందన్నారు. ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రైతుల నుండి కొనుగోలు చేయడమే కాక, రవాణా, గోనె సంచులు, హమాలీ ఛార్జీల భారం రైతులపై లేకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖకు చెందిన రూ.4800 కోట్లు పసుపు-కుంకుమకు పంచి పెట్టేందుకు నిధులు పక్కదారి పట్టించిందన్నారు.



శిలాఫలకం ఆవిష్కరించి పథకం పనులను ప్రారంభించిన ఎంపీ, ఎంఎల్ఎ

అభినవ భగీరథుడు వాసుబాబు

ఎంపిపి రామయ్య, గుండుగొలను ఉపసర్పంచి సూర్యనారాయణరాజు

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలోని గుండుగొల నుతోపాటు కొల్లేరు లంక గ్రామాలకు శుద్ధి చేసిన గోదావరి జలాలను తాగునీటిగా అందించేందుకు కృషి చేసిన ఉంగుటూరు ఎంఎల్ఎ వాసుబాబు అభినవ భగీరథుడని గుండుగొలను ఉపసర్పంచి ముదుండి సూర్యనారాయణరాజు, భీమడోలు ఎంపిపి కనుమాల రామయ్య అభివర్ణించారు. దీనికి సహకరించిన ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గుండుగొలను కేంద్రంగా రూ.85 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న 1.50 లక్షల లీటర్ల సామర్థ్యపు ఓవర్‌హెడ్ ట్యాంక్, ఒక ఎంఎల్‌డి (10 లక్షల లీటర్ల) సామర్థ్యంతో నీటిని విడుదల చేసే మైక్రో ఫిల్టర్, లక్ష లీటర్ల నిల్వ సామర్థ్యం గల సంప్ పనులకు ఎంఎల్ఎతోపాటు ఎంపీ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరాజు మాట్లాడుతూ తమ గ్రామం పక్క నుంచి గోదావరి కాలువ వెళ్తున్నప్పటికీ ప్రజలకు తాగునీరు అందుబాటులో లేకుండా పోయిందన్నారు. గత 35 సంవత్సరాల కాలంగా ఏ ప్రభుత్వమూ దీని పరిష్కారానికి చర్యలు తీసుకోలేదన్నారు. సమస్యను గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎంఎల్ఎ, ఎంపీలు స్పందించి పరిష్కారానికి రూ.85 లక్షలు జలజీవన్ మిషన్ నిధులు కేటాయించారని తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామంలో అందరికీ శుద్ధి చేసిన నీళ్లందుతాయన్నారు. భీమడోలు ఎంపిపి కనుమాల రామయ్య మాట్లాడుతూ ఎంఎల్ఎ నిత్యం తాగునీటి ఎద్దడితో ఇబ్బంది పడే కొల్లేరు లంక గ్రామాలైన ఆగడాలలంక, చెట్టున్నపాడు వాసుల దాహార్తి తీర్చేలా రెండు ప్రాజెక్టులను ఏర్పాటు చేశారన్నారు. ఆగడాలలంక ప్రాజెక్టుకు రూ.21 కోట్లు, చెట్టున్నపాడు ప్రాజెక్టుకు రూ.ఆరు కోట్లు కేటాయించారని, పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గుండుగొలను సర్పంచి కె.లక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, భీమడోలు ఎంపిడిఒ సిహెచ్.పద్మావతిదేవి, గొటికల మురళీ, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మహ్మద్ జహీర్, గుండుగొలను సొసైటీ మాజీ పాలకవర్గ సభ్యులు నల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చించినాడ బాధితులకు టిడిపి నేతల పరామర్శ

యలమంచిలి: మండలం చించినాడ గ్రామంలో దళితులకు చెందిన పెరుగులంక భూముల నుంచి వైసిపి నాయకులు చేస్తున్న అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్నారనే కారణంతో ఇటీవల పోలీసుల లాఠీఛార్జీలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటివద్ద వైద్యం పొందుతున్న దళితులు పల్లేరు శ్రీనివాసు, రాపాక బొజ్జమ్మ, తెన్నేటి స్టాలిన్‌ను గురువారం పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, పీతల సుజాత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై వైసిపి ప్రభుత్వం విచక్షణారహితంగా లాఠీఛార్జి చేయించి రక్తం కారే విధంగా తలలు పగలగొట్టి, మహిళల చాతిపై బూటు కాలితో తన్ని తీవ్రంగా గాయపర్చడం అత్యంత హేయమైన చర్యని తెలిపారు. బాధితులకు ధైర్యం చెప్పారు.

దేవపూడి ఉప సర్పంచిగా వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని దేవపూడి గ్రామ ఉపసర్పంచిగా గ్రామ పంచాయతీ ఎనిమిదో వార్డు సభ్యుడు బోయిన వేణుగోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బి.ఆనందబాబు అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నికలో ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేణుగోపాలస్వామిచే రిటర్నింగ్ అధికారి ఆనందబాబు ప్రమాణస్వీకారం చేయించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. గతంలో ఉన్న ఉప సర్పంచి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దాసరి కాశీఅన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

ధ్రువీకరణపత్రం అందుకుంటున్న గోపాలకృష్ణ

పనులను పరిశీలిస్తున్న కృష్ణమోహన్

సౌకర్యాల కల్పన ప్రభుత్వ బాధ్యత: ఎంపిపి

ప్రజాశక్తి - కైకలూరు

ప్రజలకు సౌకర్యాల కల్పన ప్రభుత్వ బాధ్యత అని ఎంపిపి అడవి కృష్ణమోహన్ తెలిపారు. గురువారం ఆయన ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్‌టి కాలనీ వద్ద పడిపోయిన కాలిబాట వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. సత్వరమే వంతెన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో దూలం శ్యామ్‌కుమార్, సర్పంచి దానం మేరీ నవరత్నకుమారి, తోట మహేష్, రాంబాబు, ఎఇ సాదిక్‌భాషా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు జ్యుట్ కార్మికుల ధర్నా

ఏలూరుఅర్బన్: ఏలూరు జ్యూట్‌మిల్లు యాజమాన్య మొండివైఖరిని వ్యతిరేకిస్తూ, కార్మికులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం పది గంటలకు స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు జ్యూట్ మజ్దూర్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు తెలిపారు. ఈ నెల ఆరో తేదీన జెసిఎల్ వద్ద ఏలూరు జ్యూట్‌మిల్లు విషయమై జరిగిన చర్చల్లో యాజమాన్యం మొండిగా వ్యవహరించిందని, ఇది సరైంది కాదని, దీనిపై ఈ నెల తొమ్మిదిన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నామని తెలిపారు.

మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా కొమ్ము వెంకటేశ్వరరావు

నూజివీడు రూరల్: నూజివీడు మున్సిపల్ వైస్‌ఛైర్మన్‌గా కొమ్ము వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వైస్ ఛైర్మన్ ఎన్నిక జరిగింది. మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ అమీరున్నీసా బేగం రాజీనామాతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల అధికారిగా సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర వ్యవహరించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ సమక్షంలో జరిగిన ఎన్నికలో కొమ్ము వెంకటేశ్వరరావు వైస్‌ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సబ్ కలెక్టర్

చెత్తకుప్పలు తొలగించాలి: డిఎల్‌పిఒ

ప్రజాశక్తి - ముసునూరు

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను ముందస్తుగా రోడ్ల పక్కనే ఉన్న చెత్తకుప్పలు తొలగించాలని పంచాయతీ అధికారులను డివిజనల్ పంచాయతీ అధికారి సుందరి ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని 16 గ్రామాల గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులతోపాటు సచివాలయ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆయా కేంద్రాలు సంపద కేంద్రాలుగా తయారై గ్రామ పంచాయతీలకు ఆదాయ ఆర్జన కేంద్రాలుగా మారాలన్నారు. గ్రామ సచివాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నారు.

మాట్లాడుతున్న డిఎల్‌పిఒ సుందరి

మొక్కలు నాటడం అభినందనీయం

ప్రజాశక్తి - మండవల్లి

ఇండియన్ బ్యాంకు మేనేజర్‌గా పని చేస్తూ పర్యావరణంపై సామాజిక స్పృహ కలిగి విధిగా మొక్కలను నాటడం అభినందనీయమని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక సభ్యులు ఎల్‌ఐసి భాస్కరరావు అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగో రోజు బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావుకు సింధూరం మొక్కను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ పరమైన సేవలందించడంలో, బీమా పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన కల్గించడంలో దుర్గారావుకు ఎవరూ సాటి రారన్నారు. విధి నిర్వహణలో బిజీగా ఉంటూనే పర్యావరణపై అవగాహన కలిగి భవిష్యత్తు తరాలను కాలుష్యం నుండి కాపాడే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించడం ఆయన గొప్ప మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ప్రొఫెసర్ సుధాభక్తుల విజయకుమార్ సుధామా ఫౌండేషన్ ప్రారంభించి పెద్దఎత్తున మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకొని ట్రీ గార్డులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇండియన్ బ్యాంక్ బ్రాంచి ఆవరణలో సింధూరం మొక్కను నాటి చెట్టుగా పెరిగే వరకు సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు మరింత సహకరించాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పి.అప్పారావు పాల్గొన్నారు.

మొక్కను అందిస్తున్న భాస్కర్‌రావు


మాట్లాడుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

అనాథ బాలలకు ఉచిత విద్య, వైద్యం అభినందనీయం

హీల్ ప్యారడైజ్‌ను సందర్శించిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

అనాథ బాలలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉచిత విద్య, వైద్యం, అందించడం ఎంతో అభినందనీయమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఆగిరిపల్లి మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ఉన్న హీల్ (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్) ప్యారడైజ్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన ప్రతిఒక్కరూ అంకితభావంతో పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, హీల్ కార్యదర్శి టి.లక్ష్మి, సిఇఒ కె.అజయ్‌కుమార్, ప్రిన్సిపల్ బి.సాయిబాబు, ఉపాధ్యక్షులు జివిపి.ప్రసాదరావు, డైరెక్టర్లు ధనప్రకాష్, ఎం.రంగారావు, వై.చౌదరి, రామచంద్రరావు, నూజివీడు రూరల్ సిఐ ఆర్.అంకబాబు, ఆగిరిపల్లి ఎస్ఐ ఎస్.చంటిబాబు, హీల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు వ్యవసాయాధికారిగా మధుమోహన్

ప్రజాశక్తి - ముసునూరు

మధుమోహన్

ముసునూరు మండల వ్యవసాయాధికారిగా ఎస్.మధుమోహన్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేస్తామన్నారు. మధుమోహన్ గతంలో వ్యవసాయ కమిషనర్ కార్యాలయంలో ఎరువుల విభాగంలో వ్యవసాయాధికారిగా పనిచేశారు. ముసునూరు మండల వ్యవసాయాధికారిగా ఇప్పటివరకు పని చేసిన సిహెచ్.శ్రీనివాసరావు తాడేపల్లిగూడెంలో సాంకేతిక వ్యవసాయాధికారిగా భాధ్యతలు స్వీకరించారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ తలారి వెంకట్రావు

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వాటర్ ట్యాంకు, వాటర్ పైపులైన్ నిర్మాణ పనులను గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చలికాని రాజబాబు, మండల కన్వీనర్ ప్రతాప్, వాసుబాబు, బొండాద వెంకన్నబాబు, ద్వారకాతిరుమల ఎంపిటిసి-1 రుద్ర సూర్యకళ వెంకటశివాజీ, నాయకులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, డైరెక్టర్లు, వైద్యులు, సొసైటీ అధ్యక్షులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంఎల్ఎ వాసుబాబు

సూరప్పగూడెంలో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి - భీమడోలు

ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారంతో 164వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ వాసుబాబు గురువారం సూరప్పగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెజ్జు బాలాజీ, ఎంపిటిసి సభ్యులు ఇంజేటి జూనియర్, ఎఎంసి ఛైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మగుంట భవానిరాణి, మండల పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టును సందర్శించిన తూర్పు ముంబై ఎంపీ

పోలవరం :బిజెపి నాయకులు, తూర్పు ముంబై ఎంపీ మనోజ్‌కోటక్ గురువారం పోలవరం ప్రాజెక్టును గురువారం సందర్శించారు. బిజెపి రాష్ట్ర నాయకులు గారపాటి సీతారామయ్య చౌదరి నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. సంబంధిత వివరాలను ఎస్ఇ నరసింహమూర్తి, సిఇ సుధాకర్‌బాబు ఎంపీ మహేంద్ర కోటక్‌కి వివరించారు.

నేరాలు - ఘోరాలు

సిహెచ్‌సిలో శవ పరీక్ష సహాయకుడు మృతి

ప్రజాశక్తి - పోలవరం

అప్పారావు (ఫైల్‌ఫోటో)

పోలవరం సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శవ పరీక్ష సహాయకుడిగా పనిచేసే మీసాల అప్పారావు (54) బుధవారం మృతి చెందినట్లు వైద్య సిబ్బంది గురువారం తెలిపారు. బుధవారం సాయంత్రం పోలవరంలో విధి నిర్వహణ అనంతరం తన నివాసం వద్ద బిపి ఎక్కువై కళ్లు తిరిగి పడిపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అప్పారావు అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు గ్రామానికి చెందిన అప్పారావు పోలవరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శవ పరీక్ష సహాయకుడిగా ఐదేళ్ల నుంచి పనిచేస్తూ వచ్చారు. అందరితో ఆప్యాయంగా మాట్లాడే అప్పారావు మృతి పట్ల స్థానికులు, వైద్య సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలవరం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది కొవ్వూరులో అతని నివాసం వద్దకు వెళ్లి సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

శ్రీనును అభినందిస్తున్న అధికారులు

పోలవరం ఎంపిడిఒగా జి.శ్రీను

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం మండల ఎంపిడిఒగా జి.శ్రీను గురువారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లాలో పనిచేసిన ఆమె ఉద్యోగోన్నతపై పోలవరం మండలానికి బదిలీపై ఎంపిడిఒగా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీను మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి బాధ్యతగా విధులు నిర్వహిస్తానని తెలిపరు. ఈ సందర్భంగా పోలవరం మండలంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపిడిఒకు శుభాకాంక్షలు తెలిపారు.

మండవల్లి ఎంపిడిఒగా రమణ

ప్రజాశక్తి - మండవల్లి

డికెవి.రమణ

మండవల్లి మండలానికి నూతన ఎంపిడిఒగా డికెవి.రమణ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో భాగంగా మైలవరం మండలం మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఆయనను మండవల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. తిరుపతి జిల్లా కెవిపి పురం నుంచి ఇఒపిఆర్‌డిగా మండవల్లి మండలానికి బదిలీపై వచ్చిన ఆనందబాబు ఇప్పటివరకు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహించారు. నూతన ఎంపిడిఒ రమణ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ మండవల్లిని ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది మండలాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.


రాజకుమార్‌ను అభినందిస్తున్న అధికారులు

తహశీల్దార్‌గా రాజకుమార్

ప్రజాశక్తి - మండవల్లి

మండలంలోని రెవెన్యూ కార్యాలయానికి నూతన తహశీల్దార్‌గా కె.రాజకుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో భాగంగా నందిగామ ఆర్‌డిఒ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న రాజ్‌కుమార్‌కు ఉద్యోగోన్నతిని కలిగిస్తూ మండవల్లి తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. మండవల్లి మండలానికి తహశీల్దారుగా పనిచేస్తున్న జనార్ధన్‌రావు వాలంటరీ రిటైర్‌మెంట్ అవ్వడంతో ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సతీష్ ఇప్పటివరకు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా పని చేశారు. ఇప్పుడు కె.రాజకుమార్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడంతో సతీష్ సెక్షన్ ఆఫీసర్‌గా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. తహశీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సేవలను ప్రజలకు అందించడంలో ముందు ఉంటానన్నారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన ఆయనను కార్యాలయ సిబ్బంది దుశ్శాలువలతో, పూలమాలలతో సన్మానించి కార్యాలయానికి ఆహ్వానించారు.

విజయ్‌కమార్‌ను అభినందిస్తున్న అధికారులు

నూజివీడు ఎంపిడిఒగా విజయ్‌కుమార్

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు మండల అభివృద్ధి అధికారిగా వి.ఎ.విజయ్‌కుమార్ గు రువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పామర్రు ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒ పిఆర్‌డిగా విధులు నిర్వహించిన విజయ్‌కుమార్ ఉద్యోగోన్నతిపై నూజివీడుకు ఎంపిడిఒగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అందేలా చూస్తామన్నారు. పల్లెలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండేలా చూస్తామన్నారు.


హెచ్‌ఎంగా బాధ్యతలు చేపడుతున్న దేవిడ్‌రత్నరాజు

లింగాల జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంగా దేవిడ్‌రత్నరాజు

ప్రజాశక్తి - మండవల్లి

మండలంలోని లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయులుగా జి.డేవిడ్ రత్నరాజు గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయనను లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డేవిడ్ రత్నరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆయనకు కానుకొల్లు పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్, లింగాల పాఠశాల ఉపాధ్యాయులు బెనర్జీలు దుశ్శాలువ, పూలమాలలు వేసి సత్కరించారు.

ఘనంగా పివి.సునీల్‌కుమార్ పుట్టినరోజు వేడుక


పిల్లలతో కేక్ కట్ చేయిస్తున్న ఎయిమ్ నాయకులు

ప్రజాశక్తి - చింతలపూడి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలిచి యువతకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి పివి.సునీల్‌కుమార్ అని ఎయిమ్ రాష్ట్ర పిఎసి మెంబర్ ఎన్ఎస్.రాజేంద్ర అన్నారు. పట్టణంలో చిల్డ్రన్ లిబర్టీ హోమ్‌లో రాష్ట్ర డిజిపి పివి.సునీల్‌కుమార్ పుట్టినరోజు వేడుకలను చింతలపూడి ఎయిమ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎయిమ్ (అంబేద్కర్స్ ఇండియా మిషన్) ముఖ్య నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం చింతలపూడిలోని లిబర్టీ చిల్డ్రన్ హోమ్‌లో పిల్లలతో కేకే కట్ చేయించారు. పివి.సునీల్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్.రాజేంద్ర మాట్లాడుతూ ఎయిమ్ సంస్థ ద్వారా దళితవాడలను ప్రత్యేక దళిత పంచాయతీలు చేయాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎయిమ్ జిల్లా నాయకులు కాకర్ల సత్యం మాట్లాడుతూ యువత పివి.సునీల్‌కుమార్‌ని ఆదర్శంగా తిసుకుని జాతి ఎదుగులకు పాటుపడాలన్నారు. ప్రత్యేక దళిత పంచాయతీలు వస్తే దళితవాడలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆజాద్, ఎయిమ్ యువత అవినాష్, హోమ్ నిర్వాహకుడు ఇజ్కియా గోందిరాజు, అవినాష్ అనిష్, ముత్యాలరావు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ముదినేపల్లి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న వైసిపి నాయకులు

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి వైసిపి మండల నాయకులు గురువారం ఆర్థిక సాయం అందించారు. వడాలి గ్రామానికి చెందిన బొల్లా మస్తాన్‌రావుకు చెందిన ఇంటికి ప్రమాదవశాత్తు బుధవారం నిప్పంటుకుని ఇంటిలోని గృహోపకరణాలు కాలి బూడిదయ్యాయి. కుటుంబసభ్యులు కట్టుబట్టలతో బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి మండల నాయకులు గురువారం వడాలి వెళ్లి అగ్నిబాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మండల పార్టీ తరుపున ఆర్థిక సహాయంగా రూ.45 వేలు నగదు, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో దూలం వినయ్, ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ ఎం.ఏసుబాబు, గ్రామ సర్పంచి మరీదు దుర్గశ్రీహనుమంతు, వైసిపి నేతలు ఈడే వెంకటేశ్వరరావు, బత్తుల కిషోర్, బొర్రా శేషు, కె.విష్ణువర్ధన్, సాక్షి సాయి, మద్రివాడ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం


వాలంటీర్లను సత్కరిస్తున్న ఎంపిపి, ఉప సర్పంచి

ప్రజాశక్తి - భీమడోలు

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులు కనుమాల రామయ్య అన్నారు. గుండుగొలను గ్రామస్థాయిలో గ్రామ సచివాలయం వద్ద గురువారం గ్రామ సర్పంచి, ఉప సర్పంచి కె.లక్ష్మి, ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఎంపికైన ఇద్దరు సేవారత్న, 54 మంది సేవా మిత్ర వాలంటీర్లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా భీమడోలు మండల పరిషత్ అధ్యక్షుడు రామయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలు వాలంటీర్ వ్యవస్థపై బురద చల్లడం సరికాదన్నారు. వాలంటీర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు నేరుగా లబ్ధిదారుల వద్దకే చేరుతున్నాయని తెలిపారు. ఇదే క్రమంలో వివిధ కార్యక్రమాల కోసం దరఖాస్తుదారులకు వాలంటీర్లు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.పద్మావతీదేవి, వైసిపి ప్రముఖులు రావిపాటి సత్య శ్రీనివాస్, రామకుర్తి నాగేశ్వరరావుతో పాటు స్థానిక ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ద్వారకా తిరుమల దేవస్థాన పాలకమండలి మాజీ సభ్యులు చిలువూరి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

నిరాశ్రయులైన బాధితులకు టిడిపి పరామర్శ

ప్రజాశక్తి - పోలవరం

బాధితులను పరామర్శిస్తున్న టిడిపి నేత బొరగం శ్రీనివాసులు

పోలవరం పంచాయతీ యడ్లగూడెంలో అగ్ని ప్రమాద బాధితులను టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. పోలవరం మండలానికి ప్రత్యేకంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వేసవిలో అగ్ని ప్రమాదం జరగడం ఇది ఐదోసారని చెప్పారు. ప్రమాదం జరిగిన ప్రతిసారి విపత్తుల శాఖ ఫైర్ వాహనాలు దూర ప్రాంతాలైన కొవ్వూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం నుంచి వచ్చేసరికి గంటల సమయం పడుతుందని, అప్పటికే నష్టం జరిగిపోతుందన్నారు. ఆఖరి నిమిషంలో వచ్చి మంటలు అదుపుచేయడం తప్ప ఫైర్ సిబ్బంది ఏం చేయలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పోలవరంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షులు పోతుల శ్రీనివాసరావు, పాదం ప్రసాద్, జల్లేపల్లి నరసింహరావు, ఆకుల రాజా, మంగిన కొండబాబు, యడ్ల వినోద్, సోమరౌతు వెంకటేశ్వర్లు, సిద్ధన రాంబాబు ఉన్నారు.

డిఇ నారాయణరావు రాగానే సత్యనారాయణకు రిలీవింగ్ ఆర్డర్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న డిఇ సత్యనారాయణ స్థానంలో టివి.నారాయణరావు ఏలూరు డిఇగా బదిలీ అయ్యారని, ఆయన జాయిన్ అయిన వెంటనే సత్యనారాయణకు రిలీవింగ్ ఆర్డర్ ఇస్తామని నగర కమిషనర్ వెంకటకృష్ణ కలెక్టర్‌కు వివరించారు. డిఇ సత్యనారాయణను బదిలీ చేస్తూ మే 31వ తేదీన ఆదేశాలు వచ్చినప్పటికీ ఆయనను రిలీవ్ చేయని నేపథ్యంలో "సత్యనారాయణకు రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వాలని వినతి" శీర్షికన గురువారం ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటకష్ణ స్పందించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. ఈ మేరకు రిజాయిండర్ కాపీని కమిషనర్ ప్రజాశక్తి కార్యాలయానికి పంపించారు.

చెరువులో చేపలు మృతి

ఆవేదనలో రైతు పాపారావు

ఆదుకోవాలని వేడుకోలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెం గ్రామంలోని శివాలయం సమీపంలోని నాలుమూల చెరువులో రెండు సంవత్సరాలుగా సంపంగి పాపారావు అనే రైతు చేపల పెంపకం చేస్తున్నాడు. ఈ క్రమంలో చెరువులో ఆక్సిజన్ లోపించడంతో సుమారు ఐదు టన్నుల చేపలు చనిపోయాయి. సుమారు రూ.నాలుగు లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు పాపారావు కన్నీరు మున్నీరవుతున్నాడు. ప్రభుత్వం నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తే గాని తన కుటుంబం అప్పల నుండి గట్టెక్కదని వాపోతున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

పూళ్లలో వీధి దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి - భీమడోలు

గుండుగొలను గ్రామం నుంచి వీధి దీపాల విషయమై స్పందనలో వచ్చిన ఫిర్యాదును పరిశీలించి గురువారం పరిష్కరించినట్లు భీమడోలు ఎంపిడిఒ సిహెచ్.పద్మావతిదేవి తెలిపారు. గ్రామంలోని పూళ్ల వీధి ప్రాంతానికి చెందిన బోయన పవన్‌కుమార్ తమ వీధిలో వీధి దీపం లేదని సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంతానికి విద్యుత్ సరఫరాతో పాటు వీధి దీపం ఏర్పాటు చేయాలని ఈ నెల 30వ తేదీన స్పందనలో దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై స్పందించిన భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. సమస్య పరిష్కారానికి ఆ ప్రాంతంలో వీధి దీపం ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. స్పందనలో వచ్చిన సమస్యను సత్వరమే పరిష్కరించిన భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫిర్యాదుదారులు కృతజ్ఞతలు తెలిపారు.

మామిడి రైతులు

నూజివీడులో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

అకాల వర్షాలు, ఈదురుగాలులతో ఏటా నష్టపోతున్న మామిడి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాలిపోయిన, దెబ్బతిన్న మామిడి కాయలను కొనుగోలు చేసి పౌడర్ తయారు చేసే ప్రాసెసింగ్ యూనిట్‌ను రూ.5 కోట్ల వ్యయంతో నూజివీడులో ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమలో వెయ్యి మంది మహిళలకు రూ.50 లక్షల భాగస్వామ్యం కల్పించి మిగిలిన మొత్తాన్ని రాయితీ ఇవ్వనుంది. దీనివల్ల ఏలూరు, కృష్ణా జిల్లాల మామిడి రైతులకు లబ్ధి చేకూరనుంది.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి శాఖ గ్రంథాలయంలో గత నెల 8వ తేదీ నుంచి కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం గురువారంతో 32వ రోజుకు చేరింది. ముందుగా విద్యార్థులతో వార్త పత్రికలు చదవడం అలవాటు చేసుకోవడం, అనంతరం బాబూరావు ఉపాధ్యాయలతో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ చెప్పారు. అనంతరం విద్యార్థులతో పలు రకాల ఆటలు ఆడించినట్లు గ్రంథాలయాధికారి ఎం.శ్రీదేవి తెలిపారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, తాడేరు గ్రామానికి చెందిన బెల్లంకొండ సత్యనారాయణ, S/o. నరసింహారావు అను నేను **దస్తావేజు నెంబరు 3453/2010** గల ఒరిజినల్ దస్తావేజులు తీసుకొని ది. 05-6-2023వ తేదీన తాడేరు నుండి భీమవరం రిజిస్ట్రేషన్ నిమిత్తం వచ్చి లేఖరు గారికి జిరాక్సు తీయించి ఇచ్చి సదరు లింకు డాక్యుమెంట్లు, ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని భీమవరం నుండి తాడేరు గ్రామంనకు బైకుపై వెళ్తుండగా మార్గమధ్యలో జారి పడిపోయినవి. కావున ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింద అడ్రసుకు తెలియజేయవలెను.

బెల్లంకొండ సత్యనారాయణ
S/o. నరసింహారావు
తాడేరు గ్రామం, భీమవరం మండలం
సెల్: 8074984417

In the Court of the Hon'ble 1st Addl. District Judge, Eluru
Crl. Appeal No. 41/2018

Between:
Dr. Karumuri Venkata Nageswara Rao
...Appellant/ D1 Complaint
AND
1. Ch.Ramoji Rao and Othes
...Respondents/ A1, A2
2. V.Satish (A2), Staff Reporter, Eenadu Daily News Paper, Hindu, Male, age, John Street, Narasimharao Pet, Eluru - 534006, West Godavari District.

పై నంబరు అప్పీల్‌లో రెస్పాండెంట్-2 అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా నోటీసు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 20-06-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్: 9848689999

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తాడేపల్లిగూడెం
I.P. 8/2014

Between:
షేక్ అహమద్ ఆలీ, S/o. సయ్యద్ బాజీ, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గణపవరం.
-పిటీషనర్/డెబ్‌టార్
Vs
రుద్రరాజు ఆంజనేయరాజు & అదర్స్
-రెస్పాండెంట్స్/ క్రెడిటర్
R-3: కంబాల శ్రీనివాసరావు, S/o. not known, హిందు, పురుషుడు, వయస్సు 50 సం॥లు, భీమవరం.
R-4: ముంగర సంజీవకుమార్, S/o. కనక లింగేశ్వరరావు, హిందు, పురుషుడు, వయస్సు 50 సం॥లు, ఏలూరు.

పిటిషనర్ తరుపు దాఖలు చేసిన పబ్లికేషన్
U/O 5, R-20 ప్రకారం

పై నెంబరు ఐ.పి. దావాలో ఫిర్యాది రెస్పాండెంట్ 3, 4లకు ఎన్నిసార్లు సమన్లు పంపినా రెస్పాండెంట్ R3, R4 లు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనుటకు నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయుచున్నాము. పై కేసు నందు రెస్పాండెంట్‌లు అయిన మీరు పై కోర్టు వారి ఎదుట వాయిదా **ది. 27-6-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు** స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు అయి కేసు తాలూకా కాగితాలు స్వీకరించి సమాధానం తెలుపవలెను. లేని యెడల కోర్టు వారు మీపై పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేయుదురు అని ఇందుమూలముగా తెలియచేయుచున్నారు.

వాయిదా: ది. 27-6-2023 ఉదయం 10.30 ని॥లకు

సమయం సత్య కిషోర్‌బాబు
అడ్వకేటు, తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం సెల్: 9392557279
ది. 08-6-2023 7780177841

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 131-135/GGMP-Mpl.Funds & General/2023-24, Dated. 08-6-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Construction of CC Road & Drains, Construction of Toilets, providing Brick Wall, and Providing Concrete Lineing to Road Side Marzines at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **5** with an amount of Rs. **32.52** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 09-06-2023. Last date of receipt of tenders is 15-06-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU